చీటీ తెచ్చిన చేటు



శ్రీ ఏ. కృష్ణారావు

ఊరికి బదిలీ అయి వచ్చాను. నేను ఆదుర్గురు పిల్లలు, నా భార్య ఒక అద్దె ఇంట్లో దిగాము. ప్రక్క వాటాలో ఒక వ్యాపార సంస్థలో పనిచేస్తున్న ఖరువది అయిదు సంవత్సరముల యువకుడు, అతని భార్య ఉంటున్నారు.

నాకు నా భార్యకు చాలా విషయాల్లో అభిప్రాయ భేదాలు. అయినా సంసారం పొరుగుతూనే ఉంది. ముఖ్యమైన అభిప్రాయ భేదాలు రేడియో కొనడం, లాటరీలు వేయడము, కాటన్ మార్కెట్ ఆడడము ఇత్యాదులలో ఏర్పడింది. వాటిని నేనువద్దనడము, ఆవిడ నమేనిరా లాభపాటి అని వాదించడము కావరానికి వచ్చిన మొదలు పొసుతూనే వుంది. వాస్తవానికి కావురానికి వచ్చిన క్రొత్తలో మా అమ్మగారిమీయా ములోనే వీటికి బీజము నడ్డట్టు గుర్తు. అ రోజుల్లో ఒక ఇత్తడి గంగాళము లాటరీకి పెట్టాడు. వానికి అణాడబ్బులు అన్నారు. రెండునవారము రెండుఅణాలు అన్నాడు. మూడునవారము ఆరణాలుఅన్నాడు. ఇలాగా వారం వారం లాటరీ కట్టే సామ్ము వెనకటి వారం కంటె రెట్టింపు అవుతుంది. దీనికి పైబముమాత్రమే పెట్టాడు. ప్రతి వారం డ్రా తీస్తూనన్నాడు. మా అమ్మగారు ఆ గంగాళము తనదే అయినట్లుభావించి లాటరీకట్టడము ప్రారంభించింది. మొదట్లో అనుకున్న అణా ఆరు వారాలు అయ్యే సరికి రూపాయల సంఖ్యలో నడిచింది. అక్కడితో చేతులు కాలి, డబ్బు కట్టడము మానేసి, కట్టిన దానికి తిలోదకాలు వదులుకుంది. అయినా కోరిక మటుకు చావలేదు. అడపాదడపా నాకు తెలియకుండానే అత్తాకోడళ్లు కూడబలుక్కునికున్నంతలో లాటరీ వాళ్లకు నమ్మిస్తూ వుండేవారు.

ఆ భాద్యము మా అమ్మగారు పోయినా నా భార్యకు వదిలేశాడు. ఊళ్లో వున్న లాటరీలు, ప్రైజు స్కీములు, చిట్‌ఫండ్‌లు ఇల్లాంటి వాటిని గురించి బోగట్టా సేకరించు వుండడము మా ఆవిడకు రివాజు. ఇలాంటి కాగితాలు ఎంత నాకు తెలియకుండా దాచిన నాకంట పడటము, ఒక చిన్న లంతర్యుద్ధము జరగడము, ఆ రోజులో ఎడమొగము, పేడ మొగము, పిల్లలతో రాయిబోరము నడవటము చివరికి ఏ వాగీశ్వరరావునివీమా, ఏ రామారావు ఏక్కలో ధర్మమా అని మాటలు కలవడము వరిపాటి అవుతుంది.

ఇలాంటి మాఆవిడ రుసరుసలు,ధూముధాములు, నివసినలు మధ్య ప్రక్క భాగములో నుండి పకపకలు, కిలకిల నవ్వులు, గాజుల చప్పుళ్లు వింటూ వుంటే నాకు మహా చెడ్డ చికాకుగావుండేది. వాస్తవానికి చిలకా గోరింకలు లాగావున్న వారిద్దరిని చూసినప్పుడు నాకు కొంచెం అసూయగా బుద్ధి ఎంత పనిచేసింది అర్థమైంది. అయినా మన వయస్సులో మనము ఇంత కంటె బాగానే కాలక్షేపము చేశాము అని మూతి వేయి వంకరలు తిప్పేటప్పటికి గతాన్ని స్మరించి "ఛీఛీవా" అనుకొన్నాను.

ఇలా ఉంటూ ఉండగా ఆ ఊరిలోవున్న ఒక చిట్‌ఫండ్ కంపెనికి నా భార్య స్నేహితుడు మానేజరుగా వచ్చాడు. పిసిపాటా లేనప్పుడువాడి కంపెనీలో వెళ్లికూచోడము మామూలు అయింది. వాడు నా ప్రాణం తీస్తూ వుండేవాడు. చీటి కట్టమని. నాకు ఎక్కడకుదురుతుందిలేద అని తప్పించు కుంటూ వుండే వాడిని. ఒక రోజున మా పేటలో వున్న ఆడవాళ్లు కూడుతున్నారు. నీవు కట్టు టానికి జంకు తున్నావని, నాకు పొరుషనము తెప్పించడానికి రెండు సర్క్యులేషన్ కార్డులు చూపించాడు. దాంట్లో ఒకటి మా ప్రక్కింటివారిది. రెండవది నా భార్యది. వీరిద్దరు కలసి చీటి కట్టడము ప్రారంభించి నాలుగు నెలలయింది. ఏక్కింటవను దస్తూరీలకార్డంతా పూర్తి చేయబడి వుంది. ఇంటికి వెళ్లిన తరువాత నెలసరి లెక్క చెప్పమంటే మాఆవిడ పెద్ద "పెద్ద "కాపెల్"లిస్టుల దగ్గర పేరు వేసిన చార్టర్డ్ ఎక్కౌంటెంట్లు బాలన్స్ షీటు తయారు చేసి ఇచ్చినట్టుగా చీటీకి కట్టే నెలసరి వాయిదా సొమ్ము మినహాయించి నయాపైసలతో లెక్క చూపించింది. అక్కడితో ఊరికోని రోజుకోసారి "ఫస్ట్ డైరెక్ట్‌గా" ఈ చీటీ విషయము ప్రస్తావిస్తూ వచ్చాను. నాలుగయిదు రోజులయ్యేసరికి ఈ రహస్యము బయట పడ్డట్టు అనుమానించి కొంచెం కొంచెం నిజం బయట పెట్టడం ప్రారంభించింది. ఉన్న విషయం ప్రక్కాయన చెప్పాడు. చీటీ కడుతున్నావు నిజమేనా అన్నాను. నిజమేనని ఒప్పుకుంది.

ఆ రాత్రి ప్రక్క భాగంలో నవ్వులు కేరింతలు అన్ని సర్దుకున్నాయి. ఏమిటి చప్పుడులేదు వారు పూళ్లోలేరా?అన్నాను. ఈ మాటలు పూర్తి చేయకపూర్వమే ప్రక్క భాగములో ఆయన భార్యతో అంటున్నాడు. నే నసలు ఆ చీటీ విషయము అయినతో అసలు చెప్పలేదు. నే చెప్పావేమిటి. నీకేమైన మతి పోయిందా ఏమిటి? అన్నాడు. మీరు చెప్పకపోతే ఎలా తెలిసింది, ఎంత చెడ్డ నుగమాళ్లంతా ఒకటేను. ఒకరహస్యం దాచలేరు అని అన్నాయి అంటోంది. కాస్త తుప్పరి సాగిందిరా అనుకున్నాను.

మర్నాడు ప్రొద్దుటికే తుప్పరి కాస్త జడివానలోకి దిగింది. కొంచెం గాలికూడా అందుకుంది. ప్రక్క భాగములో కంచాలు చెంబులు, ధనా ధనా మంటు క్రింద పడుతున్నాయి. పాపం ఆ కుర్రవాడికి భోజనము పెట్టే టప్పుడు వినవద్దనుకున్నవి వినిపించేస్తుంది. అయినా ఆవిడ ఏమనుకుంటుందో అని ఆగకుండా "వెధ్రిరకుటుంబం"లోఎన్.టి.రామారావుకు సావిత్రి భోజనము పెట్టిన విధం గుర్తువచ్చింది. ఈ చీటి విషయంలో వారిద్దరినుద్యా ఘర్షణ ఏ స్థాయికి అందు కుందో తెలియదు కాని ఎదురింగదు పెదవ్రెయ్యము అయ్యారు. అతడు సెట్టుదలకువస్తే రణ పెంకులాగావున్నాడు. ఆ అమ్మాయికూడా అతనితో దీటుగా నిలబడింది. నాలుగయిదురోజులయితర్వాత మా ఆవిడ నాదగ్గరకొచ్చి, నిజంగా ఆ లబ్బాయి పిరాతో వస్తాడా ఈ విషయం అని అంది. తబుదుబాటున ఆ అమ్మాయి వుస్సన్టు లీలగా గుర్తింది అతను తెలిసే కదా నాకు తెలిసేది. నాలుగు నెలల బట్టి జరుగుతున్న సంగతి ఇన్నాళ్లు నా కేలా తెలుస్తుందను కున్నావు అన్నాను. ఆ దెబ్బతో ఆ అమ్మాయి వారి భాగములోకి వెళ్లి సిగ్గులేకపోతే సరి అయినతో చెప్పలేదంటారు. ఆయన తెబుతుండగా విన్నాను. అబద్ధాలు ఆడేదుకుకూడా లిమిట్ అంటూ వుండాలి. (అమ్మాయి ఎస్.ఎస్.ఎల్.సి. పాసయింది) అని గోడనుద్దేశించి భర్తను నిలదేసింది. అతడికి చిరెత్తింది కాబోలు అవమానం అశ్యర్థాపను చేయపోయిన భీముడి లాగ నా దగ్గరకొచ్చి, "ఏమండి మీతో ఏనాడైనామాట్లాడాడా?అన్నాడు. Situation అట్లా డెలరప్ అవుతుందను కొనకపోవటం వలన కొంచెం తికమక పడ్డా తొణక్కుండా అదేమిటయ్యా నువ్వు చెప్పకపోతే నాకెలా తెలిసింది. సినిమాలో నాగభూషణం మాటలాగా అనేశాను. ఇంక రుజువు లెందుకు లోపలికొచ్చి కూర్చోలేక అమ్మాయి ప్రక్క గుమ్మంలోంచి కేక పెట్టింది. నా సమాధానానికి తల్లి క్రిందులైనాడో లేక భార్య నిసురుకు నిస్తు పోయాడో తెలియదుగాని రివ్వున ఇంట్లోకి వెళ్లిపోయాడు.

ఈ దెబ్బతో వాళ్లిద్దరిమధ్యపూర్తిగా చెడింది. శ్రుతి మించి రాగాన పడిందని బాధపడ సాగాను. దొంగకు తేలుకుట్టినట్లయింది నాపని. ఎలా వీరిద్దరి మధ్య అనురాగం కలిగేటట్లు చేయడం అని పరి పరి విధాల ఆలోచించడం మొదలు పెట్టాను.

దేవునిలాగ చీటిఫండ్ మ్యానేజరు ఉన్నట్లుండి ఒక ఆదివారం ఉదయం మా యిల్లు వెతుక్కుంటూ వచ్చాడు. మా బావమరిదికి వాళ్ల చుట్టాల పిల్లని ఇవ్వాలని సంకల్పం. తత్సంబంధంగా పిల్లాడి అస్తి పాస్తులు తెలుసుకోడానికి వచ్చాడు. మా బావమరిది సేరు వినే టప్పటికి మా గృహిణి డేగలాగ లోపల్నుంచి వాలింది. ఏమండోయి! మీరు వాడికి ఏమవుతారు అన్నాడు. మానేజరు అమాయకంగా మరి నెలనెల చీటి డబ్బు కట్టడానికి వెళ్తుందిగా! ప్రక్క యింటి అమ్మాయి కూడా చిట్‌ఫండ్‌మానేజరు రానడంతోటే ఏం జరుగుతుందో చూడాలని తలుపు చాటుగా నిలబడివుంది. మానేజరు పై మాటలనేటప్పటికి మా ఆవిడ నోరుతెరుచుకొని నిలబడ్డది నిలబడ్డట్లుగానేవుంది. ప్రక్కయింటి అమ్మాయి ఆమె భర్తను చెయ్యిబట్టుకొని లాక్కొని నామందు నిల జెట్టి ఏమండీ ఇప్పుడు అడగండి ఈ చీటి సంగతి ఆయన మీకు చెప్పారా అని అంటోంది. అసలు విషయమే మిటో తెలియక అతను తెల్లబోతున్నాడు. మానేజరు అయోమయావస్థలో పడ్డాడు. నా ఆవిడ తెప్పరిల్లుకొని లేనిపోని అబద్ధాలు చెప్పినా హంగామాచేశారు. ఇన్ని సంవత్సరాలు వచ్చినా తుపాకులు ద్దులు పోలేదు అంటూనా నిర్దోషిత్వాన్ని రుజువు పర్చింది. ఇంతకీ ఈ చీటిసంగతి చిట్‌ఫండ్ మ్యానేజరు ద్వారా బయటపడిందన్న నిజం బయట పడింది.

ఇది జరిగినప్పటినుంచి ప్రక్క భాగం యువకుడు నన్ను ఫోను వాడుకో నివ్వడమే కాకుండా తరుచు భార్య వూళ్లో లేనప్పుడు సినిమాలకు కూడా తీసి కెళ్తున్నాడు. ఆ అమ్మాయి కూడా అడపా తడపా చేసిన ఫలహారం పంపిస్తూ వుంటుంది. అయితే ఒక్క తాతయ్య గారికి యిష్టమున్నప్పుడు కొంచెం మనస్సు చివుక్కు మంది.

కాళిదాసు- అద్వైతము

(6 వ పేజీ తరువాయి)

జీవాత్మ పరమాత్మ సంయోగమునకై యత్నించు యోగులు, ముక్తి కొరకు— జననమరణపరంపరా విముక్తి— అనగా అమృతత్వమునకై, తమ హృదయముల లోనే నెలకొని యున్న పరంజ్యోతియైన నిస్సంశయతత్త్వమైన అభ్యాసరూపక సాధనచే (అభ్యాసేన చకాలతేయ' వైరాగ్యేణచగృహ్యతే—భగవద్గీత) కుంచించబడిన మనస్సుచే తెలిసికొందురు. మనోలయము సమాధి—ఆత్మస్థితి— స్వస్వరూపస్థితి. మనస్సొప్పుడును బహిర్ముఖమై యుండును. దానిని తీవ్ర సాధనచే లోపలకు గుంజి, దాని బహిరంతర్వ్యాపారమును నిరికట్టినచో నిన్ను నిందవచ్చును. నీవులోనే నేనే ఉన్నాను. కదా! అనగా లోనున్నపరంజ్యోతి: ప్రకాశము కానబడుటందుచే యోగి బహిరంతర్వ్యాపారపరికి ను వెనుకన్ను, దీని నరికట్టినచో నీ పరంజ్యోతిన్ను కన్పట్టును. ఇదే తామసీ వృత్తిస్వప్నసుషుప్తి బదుట యనగా, అందు చేతనే "నన్ను నీవు మనుష్యాణాంకారణం బంధమోక్షయోః" అనుట.

కాబట్టి విద్య శ్రేయోదాయకమై, అమృతప్రాప్తికరమై, మన పరిణామాత్మక సంసార బాధోద్ధారకమైన ఈ మహాతత్త్వమును కాళిదాసు తన దివ్య కావ్యములకు వాడినా చదివి భావితులు చెప్పుకొనుయుత్పాదినారు. ఉపనిషద్విద్యాప్రకాశకమైన పరతత్త్వమును పామాన్య మానవులు కనిలలోపలకును చేయబడుటకై తన కావ్యములలో మహాకవి అతిశయమైన యథార్థ తత్త్వము, సృష్టి మూలభూతమైన సూత్రాలాత్మతత్త్వము ప్రసంగించి ప్రాణశక్తిని సజ్జన కథనంద సీయిడ్డినారు. భారతీయ సంస్కృతి కాలవాలమైనాడు. కాళిదాసు అద్వైత.

వారంవారం ఆకాశవాణి

సెప్టెంబరు 13వతేదీ ఆదివారంనుండి సెప్టెంబరు 19వరకు

ఈ వారంలో నేను విన్న కొన్ని కార్యక్రమాలు బాగున్నాయి. మొదటిది 13వ తేదీ ఉదయం యువ భారతి కార్యక్రమంలో ప్రసారమయిన రచన 'హంతకుడు' నిర్వహణ రూపకళాసుందిర్ హైదరాబాద్. రచనలో ఒక క్రొత్తదనం ఉంది. తన కుమారుని ప్రేమ వ్యవహారాన్ని గురించి తెలిసిన ఒక తండ్రి అతని కుమారుని ప్రేమ ఎంత వరకు నిజమైనదో పరీక్షించడం కోసం ఒక నాటకమాడుతాడు. తానొక కన్యను అతనికి నిశ్చయించానని, ఆమెను తప్పక వివాహమాడవల్సిందనీ నిర్బంధిస్తాడు. ఆ విధంగా తన కుట్టడిని సిద్ధాకరించినట్లయితే తన ఆస్తి అ యువకునికి ఏమాత్రమూకూడా చెందకుండా చేస్తానని కూడా బెదిరిస్తాడు. కాని కుమారుడు ఆస్తిని వదలుకోడానికైనా సమ్మతిస్తాడు. కాని అతను ప్రేమించిన యువతిని విడనాడనంటాడు. ఇల్లు వదిలి వెళ్లిపోతాడు. ఇందంతా వింటూ ఉన్న మేనమామ, తన బావమరది మనసును మార్చ ప్రయత్నిస్తాడు. అప్పుడు అసలు సంగతి బయట పడుతుంది. ఈ తండ్రి తన చిన్న తనంతో ఒక యువతిని ప్రేమించి తల్లి దండ్రుల ఒత్తిడికి లొంగి ఆమెను వివాహ మాడనందువల్ల ఆమె మరణించినదనీ, ఆ బాలిక చావుకు తన మెత్త తనమే కారణమనీ, యీవాడు తన కొడుకుకూడా నిజంగా ఆ కన్యను ప్రేమించి ఉంటే తానడ్డుకాదని నిశ్చయించుకునే ఆతని ప్రేమను పరీక్షించడానికే యీ నాటక మాడానని చెప్పి వివాహ ప్రయత్నాలు చేయిస్తాడు. నాటికలో కొంత నాటకీయతఉంది. రచన కూడాబాగుంది. మొత్తం మీద నాటిక రక్తి కట్టింది.

అ మధ్యాహ్నమే ప్రసార మయిన "రంగపల్లి" కార్యక్రమంలో రెండు అంశాలలో, రెండూ కథలే, మొదటిది "మారినమాలతి" కథ. అలాగని నాటకీయతకు లోపం రానియ కథానిక చాలా బాగుంది. రచన శ్రీమతి పి. రాజ్యలక్ష్మి. రచన చాలా బాగుంది. ఇద్దరు అప్పు చెల్లెళ్లు—ఒకతె చాలా శ్రీమంతురాలు, రెండవ ఆమె ఒక గుమాస్తా భార్య. స్త్రీ చనిపోవడం కారణంగా మాలతి తనకు లేకపోయినా సోదరి దుస్తులనూ నాటనీ ఎరువు తెచ్చుకొని వినియోగిస్తూ ఉంటుంది. అది భర్త కిష్టంలేదని తెలుసు కాని చెప్పలేదు. కాని ఒకనాడు తన సోదరి పరోక్షంగా అప్పు మాటలు విని ఆమెకు తన యందెంతటి అలుసుత్పన్నమో తెలుసుకొని పూర్తిగా మారిపోతుంది. కథలో ఏమీ లేక పోయినా, కథానిర్వహణంలో, చదివిన రీతిలో మంచి రక్తి ఉంది. విసదగ్గ కథానిక. రెండవ కథానికలో ఎక్కువ కిల్పం లేదు. రచన కూడా అంత ఆకర్షణీయంగా లేదు. చదివిన రీతి కూడా బెట్టుగా ఉంది.

ఆ రాత్రే 8—15 నిముషాలకు ప్రసారమయిన నాటిక "మనసులోకెట్టెత్తే" చాలా బాగుంది. పాత్ర ధారులు మొత్తం మీద తమతమ పాత్రలను బాగానే ఒప్పించారు. ఇది సుద్రాసు కేంద్రసమర్పణ. ఇందులో పెండ్లి కుమారుని తండ్రిగా "ఉమ", "రోజా"గా భారతి, తమ పాత్రలను బాగా ఒప్పించారు. రామేశం పాత్ర కూడా బాగానే ఉంది. కాని గాత్రంలో ఒక తీర కర్కశత్వం కనిపించాయి. భావం కొంత విస్పష్టాత్మకంగా ఉంది. సమస్య వర్ణాంతర, మతాంతర వివాహం. అందులో వుండే సాధక బాధకాలు చాలా సువ్యక్తంచేసి, పెద్దల ప్రాచీన భావాలను నిరసించకుండా, గౌరవిస్తూనే, "మనసు లొకెట్టెత్తే"యీ సమస్యలన్నీ వాటంత అవే సమసి పోతాయి అన్న నిజాన్ని నిరూపించారు. విజ్ఞానాత్మకమయిన నాటిక. ప్రాచీన, అధునాతన భావాలకు అస్పదటికీ తగిన స్థానాన్ని యిచ్చి, తర్కించి, చర్చించారు రచయిత ఈ నాటికలో. అలాగని నాటకీయతకు లోపం రానియకుండా చాలా సున్నితంగా నడిపించారు నాటకము. మహీధర రామమోహనరావుగారు అభినందనీయులు.

ఇక ఆ తరువాత 8—50 నిముషాలకు ప్రసారమయిన పరిచయ ప్రసంగం కూడా చాలా విజ్ఞాన దాయకంగా, ఆసక్తి జనకంగా కూడా ఉంది. అంటు వ్యాధులను గురించి డాక్టరు జి. రామచంద్రరావుగారితోపరిచయకార్యక్రమంగా చాలా రక్తి కట్టింది. రామచంద్రరావుగారు చాలా సరళంగా, తాలూ సమాంగా కొన్ని ముఖ్య మయిన అంటు వ్యాధులను గురించి ముచ్చటించారు. విసదగ్గ కార్యక్రమం, నేర్చుకోతగ్గ విషయాలెన్నో ఉన్నాయి.

అయితే ఆ మరునాడు రాత్రి 9—15 కు వికాస తరంగిణి కార్యక్రమం, మన ప్రపంచకారచనను గురించి, ఎంతో విజ్ఞానదాయకమే అయినా చాలా గజిబిజిగా ఉంది. కుమారి రమా కల్యాణి ఎన్నో ముఖ్యమయిన విషయాలే చెప్పారు. కాని అవి ఏవీ సులభగాహ్యంగా లేవు. ఇటువంటి విషయాలను గురించి చిన్నప్రసంగాలకు ముఖ్యంగా రచనా సౌలభ్యం అవసరం. చిన్న చిన్న వాక్యాలలో సూటిగా చెప్పినప్పుడే ఆ విషయం సుగ్రాహ్యం అవుతుంది. ఇది మొదట ఆంగ్లంలో రచించి, దానిని తర్జుమా చేసిన రీతిగా ధ్వనించింది.

ఆదివారం నేను విన్న కార్యక్రమం 19వ తేది శనివారం రాత్రి 7—45 నిముషాలకు యువభారతి కార్యక్రమంలో ప్రసారమయిన చర్చ. "శాస్త్ర విజ్ఞానము—విశ్వాసాలు". చాలా ఉత్తమస్థాయిలో నడిచింది. ఈనాటి మధ్య స్పర్థ లేదని, విశ్వాసమే జీవితానికి పునాదని, మనం ఏఆచారాన్నయినా విమర్శించి దాని అర్థం తెలుసుకుని ఆచరించాలనీ, అంధ విశ్వాస మెంత గర్హ్యమయినదోప్రతి ప్రవర్తనా నాచారాన్నీ అంధ విశ్వాసమని త్రోసివుచ్చడం కూడా అంత గర్హ్యమని....యిటు వంటి ఉత్తమ భావాలెన్నో వినవచ్చాయి యీ చర్చలో భాగ స్వామినులు సుబ్బలక్ష్మి మూర్తి, సుధాదేవి సుశీలగారలిద్దరు చాలా సహజంగా చర్చించార్లు విషయాన్ని. చాలా విన దగ్గ కార్యక్రమం.

—"కౌండిన్య"



గ్రహస్థితి

వక్రగతి — మే షంలో, బుధ, కుజ కేతువులు, వీరపారంలో, రవి కన్యలో,గురు, శుక్రులు, తులలో, రాహువు, కుంభరాశిలో వరిద్రుడు, నీరిపా, కన్య, తులా రాబుధులో .

ఈ వారము వేరుశనగపప్పు, నూనె ధరలు కొంచెం పెరుగుతవి.

మేషం

[అశ్విని, భరణి, కృత్తిక 1 పా]

ఈ వారము గురు, రవి, రాహువులు వారం చివరవరకు బుధుడు అనుకూలము. గ్రహబలం బాగానే ఉంది. పాలాకాలం నుండి ఆశించి పొందలేని పనులు ఇప్పుడు పొందగలరు. వ్యవసాయం విశ్రాంతి ఏర్పడుతుంది. ఆదాయమందు మంచి అభివృద్ధి కనబడుతుంది. బంధు మిత్రుల వలన సహకార లాభములున్నా, విందు వినోదాలతో ఖరిటా బయటా సుఖంగా కాలక్షేపం చేయగలరు. సంఘంలో మాట మర్యాద, మన్ననలు, గౌరవాలు బాగా లభిస్తవి. వ్యాపార, ఉద్యోగాల్లో పరిస్థితులు బాగా అనుకూలంగా ఉంటవి. మీ గ్రహస్థితి మీకు అసాధ్యమైన వాటిని కూడా సాధ్యమయ్యేటట్లు చేస్తుంది. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

వృషభం

[కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా]

ఈ వారము బుధుడు మాత్రం అనుకూలము. మీరు ఎంత నిగ్రహించుకున్నా శక్తికి మించిన కార్యభారం, ఖర్చులు ఒక విధంగా మిమ్ములను క్రుంగదీస్తూ వుంటవి. వ్యాపార వ్యవహారాల్లో కూడా క్రొత్త పద్ధతి, నిదానంగా కనుపిస్తుంది. ఏ పనులుంటే అవి జరుగుతుందో అని ఎప్పటికప్పుడు ఎదురు చూడవలసి వస్తుంది. మొత్తంమీద విశ్రాంతిలేకుండ. కుటుంబ విషయాల్లో కూడా ఏదో రూపంలో చికాకులు తప్పవు. దైవానుగ్రహం వల్ల పెద్ద రుబ్బుదుం లేమీ ఉండవు. ఆర్థికి ఇబ్బందులు మధ్య మధ్య కొంత అశాంతికి దోహదం విస్తవి. ఎదురు చూస్తున్న ఆదాయం కొంత వుందగింది అవకాశముంటుంది. బంధు మిత్రుల సహకారాలు అర్థించండి. పనులు వాటంత టనే నెమ్మదిగా పూర్తి అవుతాయి. స్పెక్యులేషన్ లాభించదు.

మిథునం

[మృగశిర 3, 4 పా, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా]

ఈ వారము గురు, శుక్ర, కుజ కేతు, శనులు, వారం చివర్లుంచి బుధుడు అనుకూలము. ఈ వారం మీరు సాధ్యమైనా ఏనిఅంటూ ఉండండి. పట్టుదలలో ఆశించిన ఫలితాలు లభిస్తవి. మీ శ్రమకంటే మీ తప్పులకు మండి తప్పుకుంటారు. వ్యవహారం రాజకీయాలన్నీ కలిపివచ్చి రాజీపడార్థములు ఏర్పడుతాయి. వ్యాపార ఉద్యోగులకు ఆదాయంలో పంచి అభివృద్ధి ఉంటుంది. సంతానంలో పేరు ప్రతిష్ఠలు ప్రముఖంగా పెరుగుతవి. వారం మధ్యలో పనుల్లో గాని, శుభ సందర్శించిన విషయాల్లోగాని ప్రయాణాలు చేస్తారు. విందు వినోదాలతో సుఖంగా కాలక్షేపం చేయగలరు. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

కర్కాటకం

[పునర్వసు, 4, పా, పుష్యమి, ఆశ్లేష]

ఈ వారము రవి, బుధ, శుక్రులు అనుకూలురు. మీరు ఈ వారము కొంచెం శ్రమ తీసుకుని ప్రయత్నిస్తేగాని ఫలితం కనబడదు. ఆర్థికిన్నా కూర్చుంటే వున్న కొలది గడిచిపోతుంది. ధైర్యం, సాహసం పట్టుదలతో కొంచెం ప్రయత్నించి చూడండి. పనులు అనుకూల మవుతవి. వృత్తి, ఉద్యోగ వ్యవహారాల్లో సహోద్యోగుల మద్దుపలి విడిపోవచ్చును. స్వల్పలాభాయం లభ్య మవుతుంది. మధ్యవర్తిత్వ ఖర్చు పెరిగినా బ్యుణాలు కూడా బాగా పుడతాయి. పై అధికార వర్గంలో జాగ్రత్తగా వ్యవహరిస్తూ వెళ్లండి. సంభాషణలలో జాగ్రత్తగా మాట్లాడుతూ వుండండి. వ్యాపారస్తులకు ఆశించిన దానిలో సగం లాభిస్తుంది. విముగ్రుల ప్రయాణా లుండి లాభిస్తవి. ఓర్పుతోనూ త్రం వ్యవహరించుకుంటూ వెళ్లండి. స్పెక్యులేషన్ సామాన్యం.

సింహం

[మ ఘ, పుబ్బ, ఉత్తర 1 పా]

ఈ వారము శుక్రుడు, వారం చివర సురుని బుధుడున్నూ, అనుకూలము. మీకు ఈ వారము అన్ని విధ్లర సమస్యలే ఎదురవుతవి. కాని, వీటివల్ల కష్ట నష్టాలేవీ ఉండవు. మనశ్శాంతి తక్కువగా ఉంటుంది. ఏ పనికి పనికి చేయు పనులలో కొంచెం జాగ్రత్తగా వ్యవహరించవలసి వుంటుంది. ముందు ఎముంటు వృతిలేక అభిప్రాయాలు రాకుండ గమనించుచూ పోవాలి. బుణభారం ఏమాత్రం తగ్గదు. ఆదాయం మించి ఖర్చులు ఎక్కువవుతు చీకాకు లేర్పడతాయి. లాభకరమైన ప్రయాణాలు గురించి చేయ ప్రయాణాలు చేస్తారు. ఉద్యోగుల అర్థికి పరిస్థితి కొంచెం బాగుంటుంది. స్పెక్యులేషన్ సామాన్యం.

కన్య

[ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2